Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.


RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 24 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 ఆగస్టు 1-15 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

## జీవాధిపతి



★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.

★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసు క్రీస్తును గూర్చి సంపూర్ణంగా తెలియజేయు ఏకైక గ్రంథమే బైబిలు. అందున్నదాన్నిబట్టి మాత్రమే జీవానికి అధిపతి యేసుక్రీస్తేనని మనం సుళువుగా గ్రహించగలం. జీవమనగా... జీవించేదియేగాక జీవింపజేసేదని చెప్పుకోవచ్చు. అదే సమస్త సృష్టిని నడిపేదని బైబిలు స్పష్టీకరిస్తుంది. జీవంలేని ఏ ప్రాణియైన మృత్యువుకు లోనైనట్లేనని మనకు తెలుసు. లోకంలో పేరెన్నికగన్న వారి చరిత్రను అధ్యయనం చేసినా లేక పరిశీలించినా ఒక్క వ్యక్తి తప్ప, ఎవ్వరూ మృత్యువుకులోనై తనంతతానే జీవించినట్లు (బ్రతికినట్లు) కనబడదు. అలా మరణాన్ని జయించి లేచిన వానిగా, మృత్యువు తరువాత బ్రతికి అనేకులకు అగుపడినవానిగా మన ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కన్పడతారు. అందును బట్టి 'దేవునికి స్తోత్రము'. బైబిలు యేసును గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథము మరెవ్వరిని గూర్చి సాక్ష్యమివ్వక పోవుట ఒకింత ఆశ్చర్యమే. బైబిలు కంటే ముందు... మరణాన్ని జయించిలేచినట్లు ఎవరైనా ఒకర్ని గూర్చి వ్రాసినట్లు చరిత్రలో మనకు ఎక్కడా రుజువుల్లేవు. ఎందుకంటే అలా వ్రాయాలన్న గొప్ప ఆశ్చర్యకరమైన ఆలోచన ఎవ్వరికిని కలుగకపోవుటేనేమో! ఎందుకంటే మనుష్యులందరు మరణిస్తారన్నది తెలిసిందే. మరణాంతరం మరిక లేవరని కూడా తెలుసు. కాబట్టి ఒక మనిషి మరణాన్ని జయించి లేస్తాడని లేక లేచాడని ఎవరూ వ్రాయుటకు ధైర్యం చేయలేకపోయారని నమ్మొచ్చు. చూచినదాన్ని లేక పరిశోధనలో నిజమని నిరూపించబడిన వాటిని గూర్చి మాత్రమే మనుష్యులు వ్రాయగలరు.

యేసుక్రీస్తుకు ముందున్న వారికి మరణాన్ని జయించి లేచుటన్నది ఊహల్లోకి కూడా రానిది. వచ్చే అవకాశమే ఉంటే ఎందర్ని గురించో మరణాన్ని జయించి లేచారని వ్రాసి ఉండేవారని సాధారణంగా చెప్పగలం. ఎందుకంటే మనిషి బ్రతికి ఉన్నప్పుడు, చావుకి లోనవుతున్నప్పుడు వైద్యంతోగాని, మరేవిధంగానైననూ జీవించుటకే ప్రయత్నిస్తాడు. చనిపోయిన తరువాత మిగతా కార్యక్రమాలు ముగించుట కొరకే మిగిలిన వారు ఆలోచిస్తారు, ముగిస్తారు. చనిపోయినవారు మరలా బ్రతికి లేస్తారని జీవిస్తారని నిరీక్షించరు. పూర్వ దినాల్లో రాజులు తాము మరల బ్రతుకొచ్చు అన్న నమ్మకాలతో మరణాంతరం తమ శవాలను భద్రపర్చు 2లో...

### దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

ఎడిటోరియల్ 3లో

ఇది మునుపు అనేకులకు సాధ్యం కానిది. క్రైస్తవనాడుకు మాత్రం సాధ్యమైంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. 4,5లో

### నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం 6లో

### శరీరధారి దేవుడా? తెలుసుకుందాం! 7లో

### జగన్ జైల్‌కు? పార్టీ పగ్గాలు విజయమ్మకు? ఓదార్పుయాత్ర కూడా విజయమ్మకే అప్పగింత?



ఇవి నేడు రాష్ట్రంలో ప్రముఖ చర్చనీయాంశాలుగా షికార్లు చేస్తున్నాయి. జగన్ రాజకీయ భవిష్యత్తు రానున్న రోజుల్లో ఎలా ఉండబోతుందోనన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొని ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ విషయం తేలిపోనుంది.

**N**orth **E**ast **W**est **S**outh

యూత్ కాన్ఫరెన్స్
విమోచన పండుగ
సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును. యోహాను 8:32
కళావాణి ఇండోర్ ఆడిటోరియం ఎ/సి
NH-5, పోర్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,
సాలిగ్రామపురం, వైజాగ్ - 24




9347055859

## కోలుకుంటున్న సోనియా!



కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారన్న వార్త భారతదేశాన్ని కుదుపుతుంది. ఆమె శస్త్రచికిత్స కోసం అమెరికా వెళ్ళారన్నది అధికారిక వార్త. ఆమె త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు కోరుకుంటూ పూజలు చేస్తున్నారు. ఆమె త్వరగా కోలుకుంటారని అనేకమంది అభిమానులు శుభాకాంక్షలు కూడా పంపుతున్నారు. అస్వస్థతకు కారణాలను మాత్రం వెల్లడించుటకు కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి ద్వివేదీ నిరాకరించినట్లు తెలుస్తోంది.

## 'డాలర్' ధమాల్!



నేడు అగ్రరాజ్యంగా పిలువబడుతున్న అమెరికాకు గట్టి షాక్ తగిలింది. డాలర్ ధర పడిపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇన్నేళ్లుగా అమెరికా అనుభవిస్తున్న అసమానమైన 'ఎఎఎ' రేటింగ్‌ను తగ్గించి.. 'ఎఎ+' మాత్రమే ఇస్తున్నట్లు 'స్టాండర్డ్ అండ్ పూర్స్ (ఎస్ అండ్ పీ) సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ రేటింగ్ దిగజార్చడమంటే - అమెరికాలో పెట్టుబడులు పెట్టడం, ఈ దేశానికి అప్పులివ్వడం ఇక ఏమాత్రం సురక్షితం కాదని ప్రపంచ దేశాలకు సంకేతమివ్వడమే. ఆ దేశ అధ్యక్షులు ఒబామా మాత్రం ఈ సంస్థపై ఘాటుగా స్పందిస్తున్నారు. రాబోవు రోజుల్లో ఒబామా ఏం చేస్తారో వేచిచూడాల్సిందే.


## అర్హులందరకీ ఉపకారం చేస్తాం!



ఉపకారవేతనం, బోధనాఫీజుల చెల్లింపు పథకాన్ని అర్హులందరికీ చెందేలా చూస్తామని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకురావటం ద్వారా పారదర్శకత పెరిగిందని.. నకిలీ, బోగస్ దరఖాస్తుల నివారణ సాధ్యమైందని తెలిపారు. అలాగే ఫీజులు వసూలు చేసే కళాశాలలపై చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఎస్సీ, ఎస్టీల వార్షికాదాయ పరిమితి లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెంచామని ప్రకటించారు.

**టూకీగా..!**
- ❑ రాష్ట్ర విభజన విషయం తెలుగువారే తేల్చుకోవాలి : చిదంబరం
- ❑ తెలంగాణ సమస్యను రాష్ట్రంలోనే పరిష్కరించుకుంటే ఇక కేంద్రం ఎందుకు? : కెసిఆర్.
- ❑ చర్చలతోనే తెలంగాణాకు పరిష్కారం : లగడపాటి

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి...)

కొనుటకు అనేక ప్రయత్నాలు చేసేవారు. అవి మమ్మీలుగా మనకిప్పుడు త్రవ్వకాల్లో దొరుకుతున్నాయి. భద్రం చేయబడినా వారు తిరిగి బ్రతకలేదు. కాబట్టే మరణించిన తరువాత బ్రతుకుతారన్న నమ్మకం మనుష్యుల్లో లేదు. తద్విరుద్ధంగా సుమారు 2000 సం॥ క్రితం మనుష్యుల ఊహకు కూడా అందని, ఆలోచించని సంగతి జరిగింది. అది బైబిల్లో వ్రాయబడింది. అదేదనగా...

మన ప్రభువైన యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి, మూడవ దినాన లేచి ఎందరికో కనబడిన ఆశ్చర్యకర సంఘటన. ఇది చరిత్రలో ఆశ్చర్యకరమైన అతి గొప్ప సంఘటనని ఆనాటి వారు వ్రాసారు. ఈ విషయంపై వచ్చిన తర్జనభర్జనలు అనేకం.

ఇదొక వివాదాస్పదంగా అనేకులకుంది. అప్పుడప్పుడు మనం వింటుంటాం. కాని ఈ విషయం అప్పటి దినాల్లోనే వివాదానికి దారి తీసిందని బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. అటువంటి వివాదాలకు ఆనాడే బైబిలు జవాబు చెప్పింది. మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసుక్రీస్తు 'జీవాధిపతి'. ఆయన శరీరధారిగా ఉన్నరోజుల్లోనే పలికిన మాట...

★ **నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణమును పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి** (దేవుడు) **నన్ను ప్రేమించుచున్నాడు.**

ఈ విధంగా జీవంపై తనకున్న పూర్తి అధికారాన్ని లోకానికి చూపారు యేసుక్రీస్తు. అందువల్ల జీవాధిపతిగా ఆయనను అనేకులకు ప్రకటించుట క్రైస్తవులకో ఆశీర్వాదం. అది ఆయనచే క్రైస్తవులకు అప్పగింపబడిన ఒకే ఒక పని. ఆ పనిని తమ బ్రతుకు కాలంలో నెరవేర్చని వారెవ్వరైనా సరే క్రైస్తవులనబడరని గుర్తెరగాలి. యేసుక్రీస్తు తన ప్రాణమే గాక లాజరు అను తన స్నేహితుని, ఇతరులను కూడా మరణం నుండి లేపినట్లు బైబిలునందు చూస్తాం. ఆయన జీవానికి అధిపతి గాబట్టి అనేకుల యెదుట అలా బ్రతికించగలిగారు.

★ **యేసుక్రీస్తు లాజరును సమాధిలోనుండి పిలిచి మృతులలోనుండి అతని లేపినప్పుడు ఆయనతో కూడా ఉండిన జనులు సాక్ష్యమిచ్చిరి.**

ప్రజల సాక్ష్యం కలిగిన అద్భుతవ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. మరణాన్ని జయించి లేవలేనటువంటి వారెవరైనా జీవాధిపతులవగలరా? ఆలోచించాలి! ఆలోచిస్తే యేసే జీవాధిపతియని గ్రహించగలం. కాబట్టి ప్రభువు అప్పగించిన పనిని బ్రతుకు కాలంలో ముగించుటకు ప్రతి క్రైస్తవులు ప్రయత్నించాలి. అందుకు అక్షర రూపంగా ఆనాటి దినాల్లో అపోస్తలులు చేసిన పరిచర్యలే సాక్ష్యంగా మనకు కన్పడుతున్నాయి.

★ **మీరు** (యేసుని ఒప్పనివారు) **జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను_అందుకు మేము సాక్షులము.**

ఆనాటి యేసు శిష్యులైన అపోస్తలులు పలికిన పై మాటను చదివారుగా! లేఖనాలయందు మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి సంపూర్ణంగా వ్రాయబడి ఉందని మనకు తెలుసు. మనలో అనేకులు లేఖనాలను ఎంతవరకు చదువుచున్నారు? చదివితే సరిపోతుందా? ఎట్టి పరిస్థితులలోను చాలదు సుమా! దేవుని మనస్సుంది బైబిల్లో. అది తెలియాలంటే ఆయన మనసెరిగి మనం బైబిలు చదవాలి. అపుడే మనం 'గ్రహించగలం'. లేఖనాలను మన ఇష్ట ప్రకారం అర్థం చేసుకోరాదు.

ప్రతి అక్షరం జాగ్రత్తగా గమనించి చదివి గ్రహించాలి. లేకపోతే అర్థాలే మారిపోతాయని గుర్తెరిగి బహు జాగ్రత్తగా లేఖనాలను పరిశోధించాలి.

దేవుని మనస్సును దేవుని ఉద్దేశ్యాలతోనే సరిపోల్చాలి. మన ఉద్దేశ్యాలను జొప్పించి కథలు చెప్తూ బోధించు వారెవరైనా ఏదో ఒకనాడు భంగపడవలసిందే.. బ్రతుకులో చెడవల్సిందే.

దేవుడు మనల్ని భంగపడుటకు పిలువలేదని గ్రహించుకుందాం! జీవాధిపతియైన యేసుక్రీస్తును లేఖనానుసారంగా మాత్రమే బోధించుటకు ఇష్టపడదాం. మనం అలా బ్రతికితే మన బ్రతుకులు దేవునిలో బహుగా ఫలించుట తథ్యం. తద్వారా దేవుని మహిమను మన బ్రతుకుల్లోనూ, కుటుంబాల్లోనూ అనేకులకు కనబర్చగలం. అందువల్ల మాత్రమే క్రీస్తుకు సాక్షులంగా లోకస్తుల దృష్టిలో కన్పడతామన్నది నిజం.

## పాశల సాధు సుందర్‌సింగ్ ఇకలేరు!



17-03-1947 05-08-2011

కల్వరి 'సేవారత్న', అభినవ విలియమ్ కేరి అని అనేకులు పిలుచుకొనే డా. పాశల సాధు సుందర్‌సింగ్ 5 తేదీన ప్రభువునందు నిద్రించారు. ఈయన ఆధ్వర్యంలో విశాఖలో గల ప్రముఖ సంఘాల్లో ప్రథమమైనదిగా కల్వరి బాప్టిస్టు సంఘం తీర్చిదిద్దబడిందని అనేకమంది బాప్టిస్టు నాయకులు చెబుతారు. ఈ సంఘానికి ఆయన అధ్యక్షులుగా అనేక సంవత్సరాలు సేవలందించారు. ఈ మధ్యనే ఆయన మరల అధ్యక్షులుగా ఎన్నికైయ్యారు. ఆయన్ను ఎంతో అభిమానించే దేవరాజులు దంపతులు ఆయన చివరి మాటలను గూర్చి క్రైస్తవనాడుతో పంచుకున్నారు.



బ్రదర్ దేవరాజులు దంపతులు


వీరితో ఆయన దేవుడు నాకు రెండు సంవత్సరాలు ఆయుష్షు ఇవ్వాలని, అలాగే తాను సంఘానికి అధ్యక్షునిగా సేవచేస్తుండగానే చనిపోవాలని కూడా ప్రభువుని కోరుతున్నానని అనే వారట. దేవుడు ఆయనకి ఆ విధంగానే ఆయుష్షునిచ్చి చనిపోయే ముందరే సంఘానికి మరల అధ్యక్షునిగా ఎన్నిక చేసి ఆ రెండు కోరికలు తీర్చారని ఎంతో వేదనతో దేవరాజు దంపతులు క్రైస్తవనాడుకు తెలిపారు. ఇలా అనేకమంది ఆయన్ని అభిమానించే వారిని విశాఖలోనే కాదుగాని అనేక జిల్లాల్లో చూడగలం.

డా. పాశల సాధు సుందర్ సింగ్ పై స్థానిక క్విర్క్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవ. ఐజియా 'అభినవ విలియం కేరీ డా. పాశల సాధు సుందర్ సింగ్ గారు' అన్న పేరుతో ఏకంగా ఓ పుస్తకాన్నే విడుదల చేసారు. అందుక్కారణం ఇద్దరూ రచనాసక్తి గలవారే. డా. పాశల సాధు సుందర్ సింగ్ మరియు రెవ. ఐజయాలు పుస్తకాలు వ్రాయుటలోనూ అనేక విషయాలు సంకలనం చేసి పాఠకులను చదివింపజేయుటలో దిట్టలని వారిని ఎరిగినవారు అంటుంటారు.

## శివ లాజరస్ ట్రైన్‌లో సువార్త !



విశాఖపట్నం : జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ నుంచి విజయవాడ వరకు మరలా విజయవాడ నుంచి విశాఖ వరకు శివ లాజరస్ తన బృందంతో సువార్త జరిపారు. ఈ సువార్తనలో అనేకరకాలుగా స్పందన కన్పించిందని ఆయన బృందం తెలిపింది. విజయవాడలో ప్రముఖులైన కొండ విజయకుమార్ తమను ఎంతగానో ప్రోత్సాహపర్చారని సువార్త బృందం సంతోషంగా తెలిపింది. చిన్న చిన్న అవంతరాలు ఈ సువార్త యాత్రలో ఎదురైనా ఎక్కువ మంది అనుకూలంగా స్పందించారని తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా తాము సువార్తను దశదిశలా వ్యాప్తి చెందేందుకు ట్రైన్ ద్వారానే గాక మరనేక రకాలుగా తమ వంతు ప్రయత్నం తాము చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురంలో డి.ఐ. పాల్గొన్నారు. ఆంధ్రయూనివర్సిటీ స్కూల్ హెచ్.ఎమ్. సిస్టర్ సలోమి సంపూర్ణ సహకరం అందించారని శివ లాజరస్ తెలిపారు.



ప్రార్థనలో శివ లాజర్‌తో పాటు శ్రీకాంత్, కొండ విజయకుమార్ (విజయవాడ)



సువార్తకు బయల్దేరుతున్న బృందం (రైల్వే స్టేషన్‌లో)

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

**గమనిక**

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్
SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES

SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 5 సంచిక : 24 1-15 ఆగష్టు 2011



★ కీర్తనలతో నేను దేవుని నామమును స్తుతించెదను. కృతజ్ఞతాస్తుతులతో నేనాయనను ఘనపరచెదను. ఎద్దుకంటెను కొమ్ములును డెక్కలునుగల కోడెకంటెను అది యెహోవాకు ప్రీతికరము

చదవబడిన పై వాక్యమే మా కుటుంబానికున్నది. అదే మాకాశీర్వాద కారణాల్లో ఒకటైంది. క్రీస్తునందు మాకున్న ఈ 12 ఏళ్ల జీవితంలోనే చెప్పనశక్యముకాని సంగతులెన్నో! వాటన్నిటికీ మించిందే మన కోసమున్న పరలోక పట్టణ నిరీక్షణ. దీని ముందు ఈ లోకంలో మాకేదీ ఎన్నదగింది కాదు. అందుకే ప్రభువును గూర్చి "నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నా కక్కరలేదు" అనగలుగుతున్నాం. ఇది మాకుటుంబ జీవనశైలి. ఆచరణలో తప్పిపోకుండేట్లు నిరంతరం కుటుంబం యావత్తూ క్రీస్తు సులువైన కాడిని మోస్తున్నాం. అందుకు సాక్ష్యంగానే ఆరవయేట దిగ్విజయంగా ప్రవేశించింది క్రైస్తవనాడు. దేవుని దయ, మనుష్యుల దయ వల్ల నడిపింపబడుతున్నదే 'క్రైస్తవనాడు' పేపరు. ఇది దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మాకిచ్చిన 'విజయమని' తద్వారా మనందరి విజయమని సంతోషానందాలతో తెలుపుతున్నాం. అందును బట్టి 'దేవునికి స్తోత్రము'. మీకు మా 'వందనములు'. ఈ సంతోషాన్ని అందరితో పంచుకొంటున్న.

క్రీస్తునందు మీ సహోదరుడు



వై.కె.

మరియు కుటుంబీకులు,
దేవుని జత పనివారు

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 87

## బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

క్రైస్తవనాడు దేవుడిస్తున్న విజయాలనుబట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నా. నేను వ్రాస్తున్న ఈ శీర్షిక నన్నెందరికో దరిచేర్చింది. వారి అభినందనలు నన్ను మరింతగా పురిగొల్పుతున్నాయి. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము'. ఇంకా ఇలాంటి విషయాలను రానున్న రోజుల్లో కూడా అనేకము దేవుడు నాద్వారా వ్రాయిస్తారన్నది నా నమ్మకం.

గత సంచికలో మనిషి ఓటమి చెందుటకు గల కారణాలను చూచాం. అలాగని దేవుడు అందరికి అన్నిటా ఓటమే గాక విజయాలను కూడా ఇస్తున్నాడన్నది మనకు తెలిసిందే. గాని ప్రతి మనిషి జీవితంలో అపజయం అనేది తప్పక ఉంటుంది! ఎందుకంటే సుఖదు:ఖాలు, గెలుపోటములు దేవుడు మనకు మాత్రమే అనుభవించేటట్లు పెట్టారు. తద్వారా మనకు గెలుపోటముల పరిణామాలెట్టివో తెలుస్తాయి. ఓటమి అనేది ఒక చిన్న మాట ద్వారానో లేక ఏదైనా క్రియారూపకంగానో రావచ్చు. అది అప్పటి పరిస్థితికనుగుణంగా జరుగుతుంది. భూమ్మీద ఉన్న ప్రతి మనిషి విజయం సాధించినా, ఓటమిపాలైనా అది కేవలం ఈ లోక సంబంధమైనదేనని గుర్తించాలి. ఏ గెలుపైనా, ఓటమైనా కొన్నాళ్లే గుర్తుంటుంది. తర్వాత వాటిని అంతగా పట్టించుకోము కూడా. గాంధీజీ భారతదేశానికి స్వాతంత్ర్యాని తెచ్చారనే మనం అనుకుంటున్నాం. గాని గాంధీజీ కన్నా ముందే ఎందరో స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి తమ ప్రాణాలను సైతం విడిచారు. వారి గురించి కొందరికి మాత్రమే తెలుసు. గాని గాంధీజీ గురించి అందరికీ తెలుసు. వారికి ఈయనకు తేడా ఏంటని ఆలోచించారా ఎప్పుడైనా? ఆలోచించలేదా? అయితే ఇప్పుడాలోచించండి. గాంధీజీ తనకున్నదంతా విడిచి అందరిలో ఒకరిగా తిరిగి శాంతిని ఆయుధంగా ధరించుకొని సాధించారు. ఇది నేడు అనేక పాఠ్యపుస్తకాల్లో కూడా చదువుతున్నాం. శాంతిని ఆధారం చేసుకొని ప్రేమను నింపుకొని ఓర్పుతో ముందుకు సాగితే విజయమన్నది మన చెంతకే వస్తుందన్నది నిజం. ఇది మన ప్రభువైన యేసుక్రీస్తు ఈ ప్రపంచానికి నేర్పిన పాఠం కూడా.

గాంధీజీ పుట్టింది భారతదేశంలో. చదివింది లండన్‌లో. తుదకు మరణించింది భారతదేశంలోనే. భారతదేశంలో పుట్టి అప్పటికీ భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ వారి దేశంలో చదువుకున్న ఆయన మార్పుకు కారణం ఎమిటో ఇప్పటికే అనేకులకు తెలిసే ఉంటుంది. ఆయన మార్గదర్శకులు ఎవరో వేరే చెప్పాలా? అది మన రక్షకుడైన యేసుక్రీస్తును అనుసరించారనుట చరిత్రచెబుతున్న పాఠం. ఇది నేడు ఎందరు గుర్తిస్తున్నారు? గుర్తించి ప్రకటిస్తున్నారు? కుడిచెంప మీద కొడితే ఎడమ చెంప చూపించమన్నది యేసుక్రీస్తు. ఆయన మాటను ఆధారంగా ముందుకు నడిచి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు గాంధీజీ. విజేతగా నిలిచారు. ఎందుకంటే యేసుక్రీస్తు లోకాన్ని జయించిన జగజ్జేత. జగజ్జేతను అనుసరించిన వారు ఈ లోకంలో తప్పక విజేతలు కాగలరు. అని బైబిల్ చెబుతుంది. అందుకే యేసుక్రీస్తును అనుసరించిన గాంధీజీ విజేతగా నిలిచారు. యేసుక్రీస్తును కలిగియున్న మనలో ఎందరు విజేయులుగా లోకానికి కన్పడుతున్నారు? మీరే చెప్పండి. అందరూ కన్పడాలన్నదే దేవుని కోరిక. అందుకు విరుద్ధంగా అనేకుల జీవితాల్లో ఎన్నో అపజయాలు తిష్టవేసుకొని కూర్చుంటున్నాయి. అందుక్కారణం...యేసుక్రీస్తును అనుసరిస్తున్నామని చెబుతున్నా తమ క్రియలవలన దేవునికి దూరమౌతున్నారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ క్రైస్తవజీవితానికి తగదు. మార్పు ముఖ్యమైనదన్నది గాంధీజీ జీవితంలో చూచాం. గాబట్టే నేడు మనకు ఈ స్వాతంత్ర్యం. లేకుంటే ఏలా ఉండుమో మనకే తెలియదు. అంతటి ఆయనే యేసుక్రీస్తు పలికిన మాటల్లో కొన్నింటిని తన జీవితంలో చూపుటవల్ల విజేతగా నిలిచినప్పుడు యేసుపలికిన ప్రతిమాట మాకు శిరోధార్యమంటున్న క్రైస్తవులు కూడా విజేతలవాలి గదా. అవలేదంటే కారణం ఒక్కటే.. యేసుక్రీస్తును అనుసరించకపోవుటయే. ఆయనను అనుసరించుట మనకు శ్రేయస్కరం. మీరేమంటారు!

**మీ పెండ్లిరోజు, పుట్టినరోజు, ప్రభువునందు నిద్రించినరోజు తదితర వివరాలు ప్రచురించాలంటే అందుకు సంబంధించిన ఫోటోలు, వివరాలు పోస్టులోనైతే ఒకనెల, ఈమెయిలైతే కనీసం 20 రోజులకు ముందే మాకు చేరాలి. పంపిన తర్వాత ఓ సారైనా ఫోన్ చేయుట మరువకండి!**
**చందాదారులకు ఈ ప్రకటనలు 'ఉచితం'. - ఎడిటర్**

**మునుపటి క్రైస్తవనాడు పేపర్లు కావల్సినవారు సంప్రదించండి. ఎ4 సైజులో జెరాక్సు కాపీలు స్పైరల్ బైండింగ్‌తో అందిస్తాం. ఒక సంవత్సరం పేపర్లు పోస్టల్ చార్జీలతో కలిపి కేవలం ₹ 750/- మాత్రమే!**

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU ON LINE A/C**
Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**/-. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్ : 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

# ఇది మునుపు అనేకులకు సాధ్యం కానిది. క్రైస్తవనా

**24 పేపర్లను ఇలా ప్రచురించుట దేవుడు క్రైస్తవనాడుకు ఇచ్చిన విజయము. అందుకు 'దేవునికి మరియు మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రము'. ఈ విజయంలో మీరంతా పాలివారైయున్నందుకు మీకు మా వందనములు. నెలకోసారి (మాసపత్రిక), నెలకు రెండుసార్లు (పక్షపత్రిక), నెలకు నాలుగుసార్లు (వారపత్రిక) అంటూ**



2010 ఆగష్టు 16-31 (16 పేజీలు) మల్టీకలర్



2010 సెప్టెంబర్ 1-15 (8 పేజీలు)



2010 సెప్టెంబర్ 16-30 (12 పేజీలు)



2010 అక్టోబర్ 1-15 (8 పేజీలు)



2011 జనవరి 1-15 & 16-31 (16 పేజీలు) మల్టీకలర్



2011 ఫిబ్రవరి 1-15 (8 పేజీలు)



2011 ఫిబ్రవరి 16-28 (8 పేజీలు)



2011 ఏప్రిల్ 16-30 (8 పేజీలు)



2011 మే 1-15 & 16-31 (16 పేజీలు) మల్టీకలర్



2011 జూన్ 1-15 & 16-30 (16 పేజీలు)

**తండ్రియైన దేవుని ప్రేమ, యేసుక్రీస్తు కృ**

**సహవాసం వల్ల దిగ్విజయంగ**

## క్రైస్తవ

**అట్టి ధన్యతను మా కుటుంబానికిచ్చిన దేవ**

**చెల్లిస్తున్నా. సహకరించిన, సహకరిస్తున్న**

**చెల్లిందన్నది మీ అ**

- ❑ ప్రతి నెలకు 8 పేజీల చొప్పున
- ❑ సమయాభావాన్ని బట్టి ఒక్కోనెల ఒకే పేప
  పేజీలు అందించాము. ఆ విధంగా పేజీ
  చూచుకొన్నాం. ఇది మ

(ఒక్క సం॥ పాఠకులకు ఇవ్వాల్సినవి 24 పేపర్లు
204 పేజీలు. ఇది క్రై

- ❑ తొలినాళ్ల నుంచి కూడా పేర్లు మార్చి పేపరు
- ❑ పేరులోనే 'క్రైస్తవాన్ని స్పష్టీకరిస్తూ ఘనవి
- ❑ తన కుమారుడైన యేసుక్రీస్తుని అ
  ప్రచురింపజేస్తూ ఆలోచింపజేసేట్లున్న
- ❑ ఇతరుల పేపర్లు, పత్రికల్లో అడ్వర్టైజ్‌మెంట్ల
  అడ్వర్టైజ్‌మెంట్లు ఇవ్వండన్న
- ❑ చందాదారులకు ఫోన్ చేసో లేక ఉత్తరం రా
  కాని అసామాన్యమైన స్థి

**(చందాదారులను అడక్కపోవుటకు కారణం... క్రైస్తవులను**

**పంపాలన్న ప్రచురణ మాత్రమే క్రై**

- ❑ బైబిలుకు వ్యతిరేకంగా బోధించిన వారెంత
  తప్పుని నిరూపించి నిర్ద్వందంగా ఖండించి వివ
  ఇప్పటికే ఎన్నో వచ్చాయి. ఇకపైనా వస్తూనే
  ఎవరూ తిరిగి ఖండించలేదు. అందుక్కారణ

అట్టి దైవజ్ఞాన పరిపూర్ణతలోనికి మా క

**'దేవునికి**

**దేవుని సువార్త ప్రకటించుటలోను, బైబిల్లో గల అనేక మర్మగర్భ విషయాలను ఆలవోకగా వివరించుటలోను మరింత ముమ్మందుకు సాగేట్లు మీ అందరి ప్రార్థన**

# ...డుకు సాధ్యమైంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

నడుపుతున్నవారెందరో పాఠకులకు ఆ ప్రకారంగా అందించలేకున్నారు. అదెంతో కష్టతరం. అది అనేకులకు అసాధ్యమైంది. దాన్ని క్రైస్తవనాడు సుసాధ్యం చేసి చేతల్లో ఈ విధాన చూపిందని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నాం. దేవునికి యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం.



2010 అక్టోబర్ 16-31 (8 పేజీలు)



2010 నవంబర్ 1-15 (8 పేజీలు)



2010 నవంబర్ 16-30 (8 పేజీలు)



2010 డిసెంబర్ 1-15 & 16-31 (16 పేజీలు)

...ప.. పరిశుద్ధాత్మునిగా ఆయనతో అన్యోన్య ...గా **6** యేట ప్రవేశించింది మన

## ...వనాడు

**...వునికి యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతాస్తుతులు ...మీ అందరికీ వందనాలు. ఇది 'క్రైస్తవనాడు'కే ...భిమానాభిప్రాయాలే.**

...ర రెండు పేపర్లు. పక్షపత్రిక కాబట్టి. ...రుగా రిలీజైనా.. పాఠకులకు మాత్రం 8+8 =16 ...ల ప్రకారం పాఠకులకు ఏలోటూ లేకుండా ...ా నిబద్ధతకు నిదర్శనం.

... ఆ లెక్కన 24×8=192 పేజీలు, ఇచ్చినపేజీలు ...స్తవనాడు కే చెల్లింది!)

...ం నడిపించుకొనే దుస్థితి మాకెన్నడూ కల్పించని...

...జయాన్ని సొంతం చేసుకొనే భాగ్యాన్నిచ్చిన...

...నేక నామములతో ఇతరులకు సువార్తగా ...్న రచనలకు తగు జ్ఞానాన్ని ఇస్తున్న...

...్లు ఇస్తున్న వారెవర్నైనా కనీసం ఫోన్ చేసి మాకూ ...అడగని ఘనమైనస్థితి నిచ్చిన...

...సో చందాలు అడగని, ఇది అనేకులకు సాధ్యం ...తి. అట్టి స్థితి మాకిచ్చిన...

**...ం అడగక్కరలేదన్నది ఎరిగినవారము. అందువల్లే చందాలు ...స్తవనాడులో మీకు కన్పడుతుంది.)**

...టివారైనా వెరువక, వారి బోధనలైనా రచనలైనా ...రించగలిగే స్థితి క్రైస్తవనాడుది. అట్టి వివరణలు ...ఉంటాయి. ఇచ్చిన వివరణలను ఇప్పటి వరకు ...ం ఆ వివరణలు లేఖనానుకూలమగుటయే.

...కుటుంబాన్ని నిరంతరం నడుపుతున్న...

**...స్తోత్రము'**

-క్రీస్తునందు బ్రదర్ వై కనకరాజు, (ఎడిటర్)



2011 మార్చి 1-15 (8 పేజీలు)



2011 మార్చి 16-31 (8 పేజీలు)



2011 ఏప్రిల్ 1-15 (8 పేజీలు)



2011 జులై 1-15 (8 పేజీలు)



2011 జులై 16-31 (8 పేజీలు)



2011 ఆగస్టు 1-15, 8 పేజీలు

...ా సహకారాలు మరింత కోరుతున్నాం. మా కుటుంబ ప్రార్థనల్లో క్రైస్తవనాడులో పాలివారందర్ని గుర్చి గుర్తుచేసుకుంటున్నామని సంతోషంతో తెలుపుతున్నాం.




**ఆగస్టు 1**

❖ క్రీ.శ. 1619లో ఉత్తర అమెరికా వర్జీనియా రాష్ట్రంలోని జేమ్స్‌టౌన్‌లోకి మొట్టమొదటిసారి కొందరు నల్లజాతి వారిని బానిసలుగా నిర్భంధించి తీసుకొచ్చారు.

❖ క్రీ.శ. 1914లో రష్యాపై జర్మనీ యుద్ధం ప్రకటించడంతో మొదటిప్రపంచ యుద్ధం ప్రత్యక్షంగా ప్రారంభమైనట్లైంది.

**ఆగస్టు 2**

❖ క్రీ.శ. 1858లో భారత్‌లో వైస్రాయి పదవి పరిచయం.

❖ క్రీ.శ. 1870 ప్రపంచపు తొలి భూగర్భరైల్వే 'టవర్ సబ్‌వే' లండన్‌లో ప్రారంభమైంది.

**ఆగస్టు 3**

❖ క్రీ.శ. 1954లో పోర్చుగీసు వారి నుంచి దాద్రానగర్ హవేలీ స్వాతంత్రం పొందింది. దానికి గుర్తుగా అక్కడ ఈ రోజును విమోచన దినోత్సవంగా జరుపుకొంటారు.

**ఆగస్టు 4**

❖ క్రీ.శ. 1967లో నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాల్వలను ఇందిరాగాంధీ ప్రారంభించారు.

❖ క్రీ.శ.1914లో ఓహియో (అమెరికా) రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్ ప్రాంతంలో ప్రపంచంలోనే తొలిసారి విద్యుత్‌తో పనిచేసే ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 5**

❖ క్రీ.శ. 1906లో జాతీయోద్యమ భావాలను పెంపొందించేందుకు సర్ అరవిందో పశ్చిమబెంగాల్‌లో 'వందేమాతరం' పత్రికను స్థాపించారు.

**ఆగస్టు 6**

❖ క్రీ.శ. 1906లో బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమంలో భాగంగా కలకత్తాలోని పార్సీబగాన్ కూడలిలో భారతదేశపు తొలి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఆ జెండా పై భాగంలో వికసించిన 8 పద్మాలు, మధ్య భాగంలో దేవనాగరి భాషలో రాసిన 'వందేమాతరం' అనే పదాలు, కింది భాగంలో సూర్యచంద్రుల బొమ్మలూ ఉన్నాయి.

**ఆగస్టు 7**

❖ క్రీ.శ. 1173లో ఇటలీలో లీనింగ్ టవర్ ఆఫ్ పీసా నిర్మాణం మొదలైంది. అది పూర్తవడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది.

❖ క్రీ.శ. 1965లో మలేషియా నుంచి విడిపోయిన సింగపూర్ స్వతంత్రదేశంగా అవతరించింది

**ఆగస్టు 9**

❖ క్రీ.శ. 610లో గాబ్రియేలు ద్వారా మహమ్మద్ ప్రవక్తకు అల్లా ఖురాన్‌ను ప్రసాదించిన రోజుగా భావిస్తారు.

**ఆగస్టు 10**

❖ క్రీ.పూ. 586లో యూదుల మొదటి ఆలయమైన సాల్మన్‌టెంపుల్ (జెరూసలెం)ను బాబిలోనియన్లు కూలగొట్టారు. ఆ తర్వాత క్రీ.పూ. 516లో అదేస్థలంలో నిర్మించిన రెండో ఆలయాన్ని కూడా సరిగ్గా ఇదే రోజున రోమన్ సైన్యం ధ్వంసం చేసింది.

**బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.**

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

గత సంచికలో ఆల్ క్రిస్టియన్ రైట్స్ అంటే ఏమిటో కొంత తెలుసుకొన్నారని నమ్ముతున్నాం.

## ఆల్ క్రిస్టియన్ రైట్స్ రూల్స్ ఏంటి? మీరు ఏమి చేయ్యాలి?



పాస్టర్ కె. సుందర్ రాజు

1. మీరు ఈ సంస్థలో మొదట సభ్యులుగా చేరాలి. కేవలం 1 రూపాయి సభ్యత్వ రుసుము కట్టి.

2. మా ద్వారా మీరు ఒక సర్టిఫికెట్ పొందాలి.

3. మీ ప్రాంతానికి మీరే నాయకులుగా ప్రతిష్టితులవ్వాలి.

4. గ్రామ స్థాయి నుండి మండలం, మండల స్థాయి నుండి జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐక్యసంఘంగా ఏర్పడి తోడ్పడాలి.

5. మీరు అన్ని సంఘ సహవాసములతో సంబంధాలు కలిగి ఉండాలి. ఏ అసోసియేషన్‌ను మీరు చీల్చరాదు.

6. దేవుని వాక్యానికి విరోధంగానూ, భారతదేశ రాజ్యాంగాన్ని వ్యతిరేకించే కార్యకలాపాలు మీరెప్పుడూ చేయరాదు.

7. క్రీస్తు యేసు అనునామములో మిమ్ములను మీరు ఈ సేవ కొరకు ప్రతిష్టించుకోవాలి. విశ్వాసము, దయా, త్యాగము మీరు కలిగి యుండాలి. ఇవి మీరు మాకిచ్చే సహకారములు.


చాలాసార్లు కొన్ని స్థలాల్లో కొందరు అనుభవజ్ఞులు కొన్ని నీరసిల్లే మాటలు ప్రయోగిస్తున్నారు. ఆ ఎందరో వచ్చారో ఏమీ చేయకుండా వెళ్లిపోయారు. వీళ్లైతే ఏమో ఆశించి మన వద్దకు వస్తున్నారు. ఇది ఏమి మోసమో? అని. ప్రియులారా! మేము దైవ దర్శనంతో వచ్చిన వారము. భారము కలిగి మాతో ఉండి మీతోనే పనిచేయించుటకు ఇష్టపడుచున్నాము. మీరే నాయకులని చెప్పుచున్నాము. మేము మీ ప్రాంతములో అడుగు పెట్టినప్పటి నుండి ఎవరు ఏ కాలములో చేయని కార్యములు మీ ద్వారానే చేయిస్తామని మీకున్న తలాంతులను దేవుని కోసము వాడుకొని మీకు తెలియని ప్రాంతాల్లో మిమ్ములను మంచి సాధనాలుగా ప్రయోగించుకొనే భారాన్ని కలిగి యున్నామని దైవీకముగా మనవి చేస్తున్నాము. మోసము చేసే అవకాశము ఎందులోనూ కనిపించదు. మేము మీ దగ్గర ఏమీ మా కోసమంటూ అడిగేవి వుండవు. మీ కోసము మీప్రాంతపు సేవ కోసము మా సహకారము అందించు సమయాన సాధారణమైన భోజనము వక్కపూట పెడితే అదే మహాభాగ్యము. ఆ భోజనము కూడా మీకు కలిగిన దాంట్లో గంజి అన్నం పెట్టినా సంతోషమే, అది మీ ఆశీర్వాదముల నిమిత్తమే చెయ్యాలి. అంతేగానీ మా వద్ద నీవు మేము చెప్పనివన్నీ ఆశించి, చేయకూడనివి చేసి, శాంతి కోల్పోయి చిందులెయ్యద్దు. మాకు మాలలొద్దు. శాలువాలొద్దు. సన్మానాలు అంతకన్నా వద్దు. ఆ పై మీ అనుమానాలు మాపై ప్రయోగించవద్దు. తక్కువ ఖర్చులతో ఎక్కువ కార్యాలు చేసి దేవుని మహిమ పరుద్దాము. కాని మనుష్యులను మహిమ పరచవలసిన అవసరం లేదు. నేను ఒకసారి ఒక విషయమును గమనించినాను. నా మీటింగు అయిపోయినది. భోజనాలు జరుగుతున్నాయి. ఇద్దరి సేవకులు సంభాషణను మొదలు పెట్టారు. మాలకింత, శాలువాకింత, సుందర్‌రాజు గారి చార్జీలకింత, వచ్చిన వారి భోజనాలకు అయిన ఖర్చు ఇంత అంటూ చెప్పుకుంటున్నారు. ఆ శాలువాకు అంత డబ్బెందుకు పెట్టారు అంటూ గొడవ చిన్నగా మొదలై వారిద్దరు ముఖాల్లో కోపము, శాంతి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ సభలు, సేవకుల సెమినార్లు పెట్టి దాని వల్ల ఎంత మేలు పొందినాము? ఎందరికి మేలు చేసినాము? అని ఆలోచన లేకుండా అనవసర కార్యాలు, ఆలోచనలు చేసుకోవడం అంత ఆశీర్వాదం కాదని మీకు మనవి చేస్తున్నాము.

భోజనం చేసినా, పానము చేసినా ఆ దేవునికి మహిమ రావాలి గాని గొడవలు రాకూడదు. ఏవి చేయవచ్చును, ఏవి చేయకూడదో ప్రార్థన పూర్వకంగా ముందు దేవుని సన్నిధిని కనిపెట్టండి. తరువాత ఏది చేయదగినవో ద్యానములో మీకు తెలుస్తుంది దేవుని వాక్యము.

ఫిలిప్పి 4:8 ప్రకారము సహోదరులారా ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో వాటిమీద ధ్యానముంచుకొనుడి. కనుక ఎవ్వరికి మోసపోకండి. వివేచనతో ప్రతి కార్యమును దైవీకముగా, ప్రార్థనా పూర్వకంగా ప్రారంభించండి. అన్ని కార్యాలు దేవుడే జయప్రదం చేస్తాడు. అలాగ చేయకపోతే దేవునికి ప్రాధాన్యత నియ్యక దేవుడిచ్చిన కష్టార్జితము ఎలా సద్వినియోగం చేసుకొనాలో తెలియక, కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయిన క్రైస్తవ సంస్థల డైరెక్టర్లు కొన్ని విలువైన కర్మాగార సంస్థల యజమానుల కన్నీళ్లను నేనెరుగుదును. దేవుడు ఆశీర్వదించి ఇచ్చిన సొత్తును అన్యులకును, నామకార్థ బోధకులకును దారబోసిన వారిని నేనుకోకొల్లులుగా ఎరుగుదును. దానదర్మము దేవుడు చెయ్యమన్నాడని చెప్పి అపాత్రకులకు దానము చెయ్యకూడదు అని ఎందరు తెలుసుకుంటున్నారు. దేవుని దయవల్లనో, ఆ తల్లిదండ్రుల దయవల్లనో లేక పరిశుద్ధుల ప్రార్థనల వల్లనో నాలుగు కాసులింటికి దేవుడి ఇస్తే మన ఇంటి చుట్టూ దాసుల సంఖ్య అధికంగా పెరుగుతారు. మీ చేతిలో ఉండే ఆ సొత్తు ఎవరిది? మీరు మీసొత్తు కాదు. విలువపెట్టి కొనబడిన వారు. అని ఎన్ని మారులు మీరు చదవలేదు, బోధించలేదు. కనుక ఈ సంస్థ కొత్తగా వుంది ఎవరబ్బా అని తల గోక్కోవద్దు. దైవీకముగా ఆలోచన చెయ్యాలి. ప్రార్థించాలి. అలా చెయ్యక మాలవేసి, శాలువాలు కప్పి సన్మానించి ఆ తర్వాత అనుమానించక వారిలాగా లెక్కవేసి శాంతిని కొల్పోకుండా చాలా వివేకముతో ప్రతికార్యమును తలపెట్టండి. అనేక విధాలుగా కొన్ని కోట్ల రూపాయలు కొల్పోయిన వారు. ఆల్ క్రిస్టియన్ రైట్సులో సభ్యులుగా చేరి ఎంతో సమాధానంగా వున్నారు. కొంత సనిచేసినా చాలా సంతృప్తిగా వుంది అని పనిచేయుచున్నారు. అట్టి కృప ప్రభువు వారు మీకూ దయచేయును గాక.

వివేచనతో ప్రతి కార్యమును దైవీకముగా, ప్రార్థనా పూర్వకంగా ప్రారంభించండి. అన్ని కార్యాలు దేవుడే జయప్రదం చేస్తాడు. అలాగ చేయకపోతే దేవునికి ప్రాధాన్యతనియ్యక దేవుడిచ్చిన కష్టార్జితము ఎలా సద్వినియోగం చేసుకొనాలో తెలియక, కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయిన క్రైస్తవ సంస్థల డైరెక్టర్లు కొన్ని విలువైన కర్మాగారసంస్థల యజమానుల కన్నీళ్లను నేనెరుగుదును. దేవుడు ఆశీర్వదించి ఇచ్చిన సొత్తును అన్యులకును, నామకార్థ బోధకులకును దారబోసిన వారిని నేనుకోకొల్లులుగా ఎరుగుదును. దానదర్మము దేవుడు చెయ్యమన్నాడని చెప్పి అపాత్రకులకు దానము చెయ్యకూడదు అని ఎందరు తెలుసుకుంటున్నారు. దేవుని దయవల్లనో, ఆ తల్లిదండ్రుల దయవల్లనో లేక పరిశుద్ధుల ప్రార్థనల వల్లనో నాలుగు కాసులింటికి దేవుడిస్తే మన ఇంటి చుట్టూ దాసుల సంఖ్య అధికంగా పెరుగుతారు. మీ చేతిలో ఉండే ఆ సొత్తు ఎవరిది? మీరు మీసొత్తు కాదు. విలువపెట్టి కొనబడిన వారు అని ఎన్ని మారులు మీరు చదవలేదు. బోధించలేదు. కనుక ఈ సంస్థ కొత్తగా వుంది ఎవరబ్బా అని తల గోక్కోవద్దు. దైవీకముగా ఆలోచన చెయ్యాలి. ప్రార్థించాలి. అలా చెయ్యక మాలవేసి, శాలువాలు కప్పి సన్మానించి ఆ తర్వాత అనుమానించక వారిలాగా లెక్కవేసి శాంతిని కొల్పోకుండా చాలా వివేకముతో ప్రతికార్యమును తలపెట్టండి. అనేక విధాలుగా కొన్ని కోట్ల రూపాయలు కొల్పోయిన వారు. ఆల్ క్రిస్టియన్ రైట్సులో సభ్యులుగా చేరి ఎంతో సమాధానంగా వునన్నారు. కొంత సనిచేసినా చాలా సంతృప్తిగా వుంది అని పనిచేయుచున్నారు. అట్టి కృప ప్రభువు వారు మీకూ దయచేయును గాక ఆమెన్.

**ఆల్ క్రిస్టియన్ రైట్స్ క్రైస్తవ్యానికి ఏం చేస్తుంది? ఎలా చేస్తుంది? వచ్చే క్రైస్తవనాడు ప్రత్యేక సంచికలో.. చదవండి. సంప్రదించండి.**



## బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

❑ ఆస్తులు పోగేసుకున్న వారు ఆధ్యాత్మిక నాయకులా? ❑ విలాసవంతమైన భవన సముదాయాలున్న వారు దైవాంశ సంభూతులా? ❑ చుట్టూ భజన పరులను ఏర్పరచుకున్న వారు దేవుని గూర్చి ఏం చెబుతారు? ఎలా చెబుతారు? ❑ భక్తి ముసుగులో వేలాది కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుంటే 'దేవుడు' చూస్తూ ఎలా ఊరకుంటున్నారు?

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# శరీరధారి దేవుడా..!?

దేవుని పేరట మోసాలు చేయువారు సమాజానికి కీడుగా ఉండలేరు. కొంతలో కొంతైనా సమాజ శ్రేయస్సుకు పాటు పడతారు.


అది వారియెడల దేవుని క్షమకు కారణమౌతుందన్నది పండితులైన భక్తుల భావన.. వివరణ. దుర్మార్గాలు చేస్తూ సమాజానికి పీడగా మారిన వారికి కలిగే శిక్షకు వారు పాత్రులేగాబట్టి ప్రజలు వారికి జరిగిన దాన్ని గురించి అంతగా పట్టించుకోరు. అదే ఆధ్యాత్మిక నాయకులైన వారు దేవుని పేరట చేయు మోసాలకు తగిన శిక్ష అనుభవించునప్పుడు ప్రజల్లో వారిపట్ల ఏహ్య భావం నెలకొంటుంది.

అప్పటి వరకు వారినెంతగానో గౌరవిస్తూ, పూజిస్తున్న వారే వారి అన్యాయ అక్రమాలు వెలుగు చూచినప్పుడు బాధపడతారు. దేవుని పేరట ఇంత మోసమా? అంటు చర్చలు జరుపుకుంటారు. వారే ఇలా అయితే ఇక వారిని నమ్మిన వారి పరిస్థితి లోకంలో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మీరు పూజించిన నాయకుడు అంత మోసగాడా? ఆయనకు అన్ని జబ్బులుంటే ఇక మీకేం ఆరోగ్యాన్నిస్తాడు? తదితర ప్రశ్నలతో చుట్టూ ఉన్నవారు ప్రశ్నించుట వల్ల ఆయా ఆధ్యాత్మిక నాయకులను గుడ్డిగా వెంబడించేవారు సమాధానం చెప్పలేకపోవుటా చూస్తున్నాం. సతమతమగుటా చూస్తున్నాం. ఒక్కోసారి ఆయా నాయకుల భక్తులు సిగ్గుతో తలదించుకొనుటా చూస్తున్నాం.

ఆధ్యాత్మిక నాయకులన్న వారు ఎలా ఉండాలన్న దానికి ఒక్కొక్కరు ఒక్కోలా భాష్యం చెబుతారు. ఎవరేం చెప్పినా దేవుని పేరట లోకంలో సేవలు చేస్తున్నవారైనా, పూజింపబడుతున్న వారైనా పొరుగువారిని ప్రేమించాలి. తరతమ బేధాలుండరాదు. ధనాపేక్ష కూడదు. తమకు భక్తుల ద్వారా వచ్చిన ధనకనకవస్తు వాహనాదులేవైనా వాటిని అక్కరగల ఇతరులకు ఇవ్వాలి. తద్వారా అందరిలోనూ అభివృద్ధిని చూడాలి. ఒకరియెడల ఒకరికి సోదరభావం పెంపొందింపజేయాలి. తమకోసం విలాసవంత భవనాలు కట్టించుకొన్న ఆధ్యాత్మిక నాయకులు అవివేకులేనన్నది విమర్శకుల వాదన. వారికా సొమ్ము భక్తులిచ్చింది. అది వారికి భవన సముదాయాలుగా మార్పు చెందితే ఎవరికి లాభం? సాటి వారికి సహాయపడని భక్తి భక్తేనా? తాము నిర్మించుకున్న మహాసౌధాలు కొన్నాళ్లు ఉంటాయేమో గాని తామె న్నాళ్లుంటారో వారికి తెలుసా? ఎవరి కాలమెప్పుడొస్తుందో ఎవరికీ ఎరుకలేదు. అందరికి తెలిసిన ఈ మాట ఆధ్యాత్మిక నాయకులన్న వారికి తెలియదంటామా? తెలుసుకదా. వారి బోధలు అవేకదా. వారు చనిపోయిన తర్వాత ఆ మహాసౌధాల్లో ఎవరుంటారు? అవి మాత్రం శాశ్వతంగా ఉంటాయా? ఉండవు! ఆ మాత్రం దానికి భక్తుల సొమ్ముతో మహాసౌధాల నిర్మాణాలెందుకు? తమ తమ ఆధిక్యత, దర్పాన్ని వెలిబుచ్చుటకా? ఆధ్యాత్మిక నాయకులకు అవి ఉండరాదన్నది విమర్శకుల వాదనే. వారు తమ బ్రతుకుల్లో దేవుని చూపాలి. **దేవుడు లోకాన్ని పూర్తిగా మనకిచ్చారు. ఏదీ కోరలేదు. మనమే ఆయన ఇల్లు. "మానవ దేహాలే దైవాలయాలు". ఇది బైబిలు చెప్పిన నిజం.**

శకపురుషునిగా లోకస్థులచే గుర్తించబడి, గౌరవించబడుతూ మాబోటి అనేకులచే పూజింపబడుతున్న యేసుక్రీస్తు జీవితమే ఆధ్యాత్మిక నాయకులకు మాదిరి కావాలన్నది క్రైస్తవ పండితుల భావన. ఆయన తన కొరకు ఏమీ కోరలేదు. తలవాల్చుకొనుటకు చోటులేదని సాక్ష్యమిచ్చుకున్న ఆధ్యాత్మిక నాయకుడాయన. సేవకు భక్తులచే ఇవ్వబడుతున్న ధనం కూడా తన యొద్ద ఉంచుకోలేదు. తన శిష్యుల్లో ఒకడు ఆ విషయాలు చూచుకొనేవాడు. ధన ప్రేరేపితుడైన ఆ శిష్యుడు ఆ ధనాన్ని దొంగిలించి చెడి'పోయాడు'. యేసును శత్రువులకు అప్పగించాడు. చివరకు ఉరి పెట్టుకొని చచ్చాడు. అవును, దేవుని పేరట సేవ చేయువారు ధనానికి దూరంగా ఉండాలి. ధనాన్ని సేవకు వాడక సొంతానికి వాడుకొన్న వారందరూ తదుపరి కాలంలో తమ కీర్తిని పోగొట్టుకొని, సేవలో చెడ్డపేరు తెచ్చుకొనుట ఖాయం. చివరాఖరుకు రకరకాల కష్టనష్ట రోగాలు భరించుటా తప్పదు. **ఇది దేవుని చట్టం. దానికెవరూ అతీతులు కారు.** ఒకనాడు ప్రజలచే పూజించబడి.. తర్వాతి దినాల్లో చెడ్డపేరు తెచ్చుకొంటే ఏం లాభం? వారికేం ప్రయోజనం? చివరి దినాల్లో రోగాలు రొష్టులతో బాధపడి మరణిస్తే సమాజానికి ఇచ్చే సందేశమేంటి? ఆధ్యాత్మికులైనా, నాయకులైనా ఈ విషయం ఆలోచించాలి. బ్రతికున్నప్పటి వలే తమ మరణాంతరం కూడా ప్రజలకు తమయెడల అట్టి భావనే ఉండేట్లు చూచుకోవాలి. ప్రతి ఆధ్యాత్మిక నాయకుడు ఈ విషయాన్ని తమ బ్రతుకుల్లో చూపాలి. అలా చూపగలిగితే వారిని పూజించే నాయకులు, భక్తులు, ప్రజలు కూడా ఆ మాదిరినే అనుసరిస్తారు. ఎవరి జీవితమైనా ఇతరులకు మాదిరిగా ఉండేట్లు చూచుకోవాలి. అట్టి వారే తమ శరీరాలను దేవునికి ఆలయంగా మలచుకోగలరు. దైవత్వాన్ని తమ బ్రతుకుల్లో చూపగలరు. అది చాలు! సమాజశ్రేయస్సుకు.

దేవుడనని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. దేవుడనని భ్రమింపజేయాల్సిన అవసరం అంతకంటే లేదు. అమాయక భక్తులచే లేనిపోని ప్రచారాలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఆధ్యాత్మిక నాయకులకు తగదు. ఏ శరీరధారి తమ ప్రచారాల వల్ల దేవుడు కాలేదు. అందువల్లే ప్రభువైన యేసుక్రీస్తు తాను జీవించిన కాలంలో ఎక్కడా ఎవరితోనూ దేవుడనని చెప్పుకోలేదని బైబిల్లో చదువగలం. తాను చేసే అద్భుతాలను గూర్చి అవి జరిగిన వారితో మీరెక్కడా వాటిని గూర్చి చెప్పకండన్న ఆంక్ష విధించారు. ఆధ్యాత్మిక నాయకులకు ఇంతకన్నా మాదిరి చూపిన వ్యక్తి ఈ లోకంలో వేరొకరు లేరనుట అతిశయోక్తి కాదు.




# తెలుసుకుందాం!

### ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ 60 నిమిషాల ఆడియో కేసెట్‌లో 565 అడుగుల టేపు ఉంటుంది.

❖ కప్పలన్నింటిలోనూ గోలియత్ జాతి కప్పలు అతి పెద్దవి. ఇవి 33 సెం.మీ. పొడవు వరకూ పెరుగుతాయి.

❖ ఆరోగ్యవంతుడైన ఓ వ్యక్తి సాధారణంగా ఒక్క బూడిదరంగులోనే 500కు పైగా షేడ్స్‌ను చూడగలడు.

❖ ఐన్‌స్టీన్, హెలెన్‌కెల్లర్, అలెగ్జాండర్, నెపోలియన్, జూలియస్ సీజర్... వీరంతా ఎడమ చేతి వాటం కలవారే.

❖ కుక్కలు ఎక్కువగా ఉన్నది అమెరికాలో. రెండవ స్థానంలో ఫ్రాన్స్ ఉంది.

❖ కోలా వేలిముద్రలు మనిషి వేలిముద్రలను పోలి ఉంటాయి.

❖ మోనోక్లిడ్ పాము విషం కింగ్‌కోబ్రా విషం కన్నా శక్తివంతమైనది.

❖ చైనా తన ఆహార అవసరాలలో భాగంగా 10శాతం బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు 80శాతం మేర పెరుగుతాయి.





❖ అలస్కాను 1867లో రష్యా నుంచి ఎకరా భూమి రెండు సెంట్లు (డాలరుకు వంద సెంట్లు) లెక్కన అమెరికా కొనుగోలు చేసింది.

❖ ఆవు పాలతో పోల్చితే ఒంటె పాలలో పది రెట్లు ఐరన్ ఎక్కువగా ఉంటుంది.




❖ సీటు బెల్టు పెట్టు కోవాలనే నిబంధనను ప్రపంచంలోనే మొదటిసారి న్యూయార్క్‌లో 1984లో అమల్లోకి తెచ్చారు.



❖ ప్రపంచంలోనే అతి చిన్న దేశమైన వాటికన్‌సిటీ వైశాల్యం 109 ఎకరాలు.

❖ సుత్తి... కొట్టేవైపు భాగాన్ని చీక్ అనీ పిడి అడుగు భాగాన్ని పీన్ అనీ అంటారు.

❖ అమెరికా అధ్యక్షభవనం వైట్‌హౌస్‌లో 1825 దాకా ఆధునిక టాయిలెట్ లేదు.



క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి.. రోమా 16:16

# సువార్తికుల సదస్సు

అంశం : **సంఘము**

స్థలము : విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజి

తేది : 15 ఆగస్టు (సోమవారం) 2011 నుండి 19 ఆగస్టు (శుక్రవారం) వరకు

సమయం : ఉ॥ 9:30 ని॥ల నుండి మధ్యాహ్నం 1:00 గం॥లవరకు

అడ్రసు : ఎమ్.ఐ.జి. - 62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక -44

ప్రసంగీకులు :

**సహో. రస్సెల్ జి. బెల్ గారు** (అమెరికా)
(ప్రముఖ అంతర్జాతీయ సువార్తీకులు)

**సహో. జాన్ ఓనీయల్ గారు** (అమెరికా)
(అంతర్జాతీయ సువార్తీకులు)

**సహో. టి. ప్రసన్న విజయకుమార్** (ద్రాక్షారామం)

**సహో. ఎమ్. జాన్‌డీన్, వి.వి.బి.సి.**

బస్సు రూటు : కాంప్లెక్స్/ రైల్వేస్టేషన్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు బస్సు నెంబర్ 400. ఇక్కడనుండి సమతానగర్‌కు ఆటోలో రావాలి

*ప్రేమతో ఆహ్వానించువారు*

**ఎమ్. శామ్యూల్ రాజు** డైరెక్టర్, విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజి

*టూకీగా :* ◆ బియ్యం నిల్వ వుంచిన డబ్బాలో పుదీన ఆకులు లేదా ఆ పొడిని వస్త్రంలో మూటకట్టి ఉంచితే పురుగులు దరిచేరవు.

◆ బొద్దింకలు తిరిగే ప్రాంతంలో దోసకాయ మొక్కలను ఉంచితే వాటి బెడద తగ్గుతుంది.

◆ లెదర్ బూట్లను అరటిపండు తొక్కతో రుద్ది.. తరువాత వస్త్రముతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

◆ ఉడికించి పట్టుతీసిన బంగాళదుంపలపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. రంగుమారకుండా వుంటాయి.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలను అడ్డుపెట్టుకొని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు గనుక వాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థం లేని అపార్థాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు. అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజ మందిరంలో బోధిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నాడు. ఈ చేయి పడిపోయిన వాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చేయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్ళ వైపు ఒకసారి చూసి, ఆ చేయి పడిపోయిన వాడితో 'నీ చేయి చాపు' అని అన్నాడు. ఆ చేయి పడిపోయివాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగతో తొక్కుతున్నాడు గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టారు.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్ళు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకం వుంది. అందులో ఆయనను వెంబడించిన వారు చేసిన వ్యాఖ్యానాలు, అంగీకరించని వారు చేసిన విమర్శలు ఉన్నాయి. 564 పేజీల ఈ పుస్తకం కావలసినవారు పోస్టుకార్డు మీద వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

*సౌందర్య చిట్కాలు :* ◆ చెంచా నిమ్మరసంలో చిటికెడు పసుపు కలిపి మోచేతులకు వ్రాయాలి. పావుగంటయ్యాక చల్లని నీళ్లతో కడిగేస్తే నలుపు తగ్గి చర్మం మృదువుగా మారుతుంది. మూడురోజులకోసారి ఇలా చెయ్యాలి.

◆ కొత్తిమీరను మిక్సీలో వేసి రసం తీయాలి. దానికి గులాబీనీళ్లు జోడించి పెదాలకు వ్రాయాలి. కొద్దిసేపయ్యాక కడిగి నెయ్యిగాని కొబ్బరినూనె గాని వ్రాస్తే మృదువుగా తయారవుతాయి.

◆ ముఖంపై నల్లటి మచ్చలను దూరం చేసుకోవాలంటే వాడేసిన నిమ్మచెక్కలను ఎండబెట్టి పొడిచేసి రెండు చెంచాల సున్నిపిండిలో తగినంత కలిపి చర్మానికి మర్దన చేస్తే సమస్య నియంత్రణలో ఉంటుంది.

21 దినాలు
ఉపవాస ప్రార్థనా పండుగలు
JOIN US
నీ భారము యెహోవామీద మోపుము, ఆయనే నిన్ను ఆదుకొనును. కీర్తన 55:22
సుబ్బలక్ష్మి కళ్యాణమండపము
శ్రీ కన్య థియేటర్ ఎదురుగా
రైల్వే న్యూకోలనీ బస్ స్టాప్, వైజాగ్ - 16
జూలై 25 నుండి ఆగష్టు 14 వరకు
ప్రతీ రోజు ఉ॥ 9 గం॥లకు మరియు సా॥ 5 గం॥లకు



Dr. P.J. Stephen Paul
9347055859

యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980
CHRISTAVANAADU
Regd. News Paper (Fortnightly)
Entering 6th Year
వాక్యాసక్తులకు ఆశ్చర్యాన్ని కలిగించే... లేఖన మర్మాలను ఆలోకగా వివరించే...
దుర్బోధకులెంతటివారైనా వెరువక ఖండించే ....
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
Head Office : Flat No. 208, Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040, Andhra Pradesh, India.
6వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంలో... మీ రచనలు, శుభాకాంక్షలు అందించి సహకరిస్తారని ఆకాంక్షిస్తున్న... యేసుక్రీస్తునందు మీ సహోదరుడు వై. కనకరాజు, ఎడిటర్



A Matchless Christian News Paper



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20